ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


పోలకల్ మెయిన్ స్కూల్ ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం


ఓర్వకల్లులో హెచ్ఎం రామచంద్రారెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కోడుమూరు రూరల్ : మండలంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఉపాధ్యాయులను విద్యార్థులతోపాటు ఆయా గ్రామాల ప్రజలు సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. పులకుర్తి హైస్కూల్‌లో కాంట్రాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి ఉపాధ్యాయులను సత్కరించారు.

పాణ్యం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా స్కూళ్లలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బలపనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నారాయణ ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సి.బెళగల్: మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఆయా స్కూళ్లలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కొందరు విద్యార్థులకు ఉపాధ్యాయులకు చిరు కానుకలను సమర్పించుకుని గురుభక్తిని చాటుకున్నారు. ఆయా పాఠశాలల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


పులకుర్తి హైస్కూల్‌లో ఉపాధ్యాయలను సన్మానిస్తున్న గ్రామస్తులు

కల్లూరు: మండలంలోని గ్రామీణ, అర్బన్ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సర్వేపల్లె రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు ఘన నివాళులర్పించారు. కల్లూరు అర్బన్ శరీన్‌నగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో ఎంఈఓ శ్రీనివాసులును ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఉలిందకొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మయ్య ఆచారిని గ్రామస్తులు సన్మానించారు. అలాగే తడకనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను గ్రామస్తులు సన్మానించారు.

ఓర్వకల్లు: మండలంలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లె రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ జోషిలా వాట్స్‌ను సన్మానించారు. అదేవిధంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రామచంద్రారెడ్డిని సన్మానించారు. కన్నమడకల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మద్దమ్మను ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పూడిచెర్ల జడ్పీ హై స్కూల్ నందు హెచ్ఎం విజయలక్ష్మిని ఉపాధ్యాయులు సత్కరించారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం కిషోర్‌కుమార్


బలపనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


తిమ్మందొడ్డిలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


హెచ్ఎం బ్రహ్మయ్య ఆచారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

క్లుప్తంగా

వెల్ఫేర్ అసిస్టెంట్లకు పని భారం తగ్గించాలి


ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంటు

కల్లూరు: పని భారం తగ్గించాలని కోరుతూ గురువారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులుకు గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్లు పరమేష్, గణేష్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు పాఠశాలలో మరుగుదొడ్ల శుభ్రత ఎలా ఉందో తనిఖీ చేసి సర్వే ఫాం పూర్తి చేయాలని ఆదేశించడం తగదన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి


కళాశాల ఆవరణలో మొక్క నాటిన దృశ్యం

పాణ్యం: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, బాధ్యతగా సంరక్షించాలని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. గురువారం కళాశాలలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కల ప్రయోజనాలుపై విద్యార్థులుకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కనీసం ఓ మొక్కను నాటి సంరక్షించాలన్నారు.

వేలంపాటలో రూ. 42లక్షల ఆదాయం


వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

పాణ్యం: మండల పరిధిలోని కొత్తూరులో వెలసిన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆయలంలో గురువారం తలనీలాల బహిరంగా వేలంపాట నిర్వహించారు. ఈఓ రామక్రిష్ణ మాట్లాడుతూ ఆన్‌లైన్, మాన్యువల్‌గా ఈ వేలంపాట నిర్వహించామన్నారు ఆన్‌లైన్‌లో మైదుకూరు పట్టణానికి చెందిన మంగమ్మ రూ. 42లక్షల 25వేలకు హెచ్చు పాడారన్నారు. గతేడాది కంటే రూ. 5లక్షల 99వేలు ఆదాయం సమకూరిందన్నారు.

హెచ్ఐవీ నివారణపై అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న మిరమ్‌రెడ్డి

పాణ్యం: బలపనూరు గ్రామంలో గురువారం హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై కార్మికులు, ప్రజలకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ సూపర్‌వైజర్ మిరమ్‌రెడ్డి అవగాహన కల్పించారు. జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధిని దూరం చేయొచ్చని మిరమ్‌రెడ్డి సూచించారు. ఆ వ్యాధి గ్రస్తులు చులకనుగా చూడకూడదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక చికిత్సలు అందజేస్తున్నారని, వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లింక్ వర్కర్ నాగేశ్వరమ్మ, ఏఎస్ఎం ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి


గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కోడుమూరు రూరల్ : పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు డిసెంబర్ నాటికి పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని ప్యాలకుర్తిలోని జగనన్న కాలనీని గురువారం హౌసింగ్ సిబ్బందితో కలిసి ఎంపీడీఓ పరిశీలించారు. వివిధ దశల్లో నిలిచిపోయిన గృహాల లబ్ధిదారులతో ఎంపీడీఓ మాట్లాడారు. వంద రోజుల్లోగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్, ఇంజినీరింగ్ సిబ్బందిని ఎంపీడీఓ ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్యాలకుర్తి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిష్టర్లను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ సూచించారు. బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ హెచ్చరించారు.

సన్మానం


శాంతిరామ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌శెట్టిని సన్మానిస్తున్న దృశ్యం

పాణ్యం: మండల పరిధిలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న శాంతిరామ్ ఫార్మసీ కళశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న మధుసూధన్‌శెట్టి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎన్నికవ్వడంతో అనంతపురం జిల్లా జేఎన్‌టీయూలో గురువారం ఆయనను సన్మానించారు. ఆయనను జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ క్రిష్ణయ్య శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. మధుసూదన్‌శెట్టిని చెర్మన్ శాంతిరాముడు, డైరెక్టర్ శివరామ్, డీన్ అశోక్‌కుమార్, సిబ్బంది అభినందించారు.

యువతి ఆత్మహత్య


మృతి చెందిన రిబ్కా

పాణ్యం : మండల పరిధిలోని కొలూరు గ్రామానికి చెందిన ఓ యువతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ రెడ్డి గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన బాలస్వామి కుమార్తె రిబ్కా(22) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతుంది. మనస్థాపానికి గురైన రిబ్కా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వా సుపత్రికి తరలించామన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న జగన్నాథం

ఓర్వకల్లు: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేశారు. సీపీఐ మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో జిల్లా కార్యవర్గ సభ్యుడు జగన్నాథం మాట్లాడారు. బియ్యం, కందిపప్పు, నూనె, కూరగాయలు తదితర నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాల్సిన ప్రభుత్వం మాటలతో మభ్యపెడుతుందన్నారు. నాసిరకం బియ్యం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి మహబూబ్‌బాషా, ఏఐవైఎఫ్ నాయకులు వలి, సురేష్, రంగన్న, దస్తగిరి, చిన్నరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

కోడుమూరు రూరల్ : వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను కూర్చొబెట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోడుమూరు సీఐ తబ్రేజ్, జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. కోడుమూరులోని బృందావన్ ఫ్యాన్సీస్టోర్ యజమాని జనార్దన్ శెట్టి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు, భారతి సిమెంట్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ ఎద్దుల సూర్యరెడ్డి మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సీఐతోపాటు జెడ్పీటీసీ, సీపీఐ జిల్లా నాయకులు కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ, జెడ్పీటీసీ మాట్లాడుతూ పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేయాలన్నారు. జనార్దన్‌శెట్టి ఎనిమిదేళ్లుగా మట్టి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లారెడ్డి, ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.


వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సీఐ తబ్రేజ్, జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి

సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి


బాలింతల ఆరోగ్య బుక్‌లెట్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ భాస్కర్

ఓర్వకల్లు: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ సూచించారు. గురువారం నన్నూరు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని ఎస్. బోయినపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లో నిర్వహించిన సంచార వైద్య సేవలను ఆయన తనిఖీ చేశారు. సంచార వైద్య సేవలను ప్రజలు వినియోగించుకుంటున్నారా? లేదా అని వైద్య సిబ్బందిని ఆయన అడిగి ఆరాతీశారు. అనంతరం డాక్టర్ ఎల్ భాస్కర్ మాట్లాడుతూ.. సంచార వైద్య వాహనం వద్దకు వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేయాలని సూచించారు. సచివాలయ పరిధిలో గల ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య కార్యకర్త, ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులో వుండి ప్రతిరోజు గృహాలను సందర్శించి అవసరమైన వైద్య సేవలను అందజేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి, క్లోరినేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా ఎంఎల్‌హెచ్‌పీలు వారంలో మూడు రోజులు నీటి నమూనాల నాణ్యత పరీక్షలు నిర్వహించి సంబంధిత యాప్‌లో వివరాలను పొందుపర్చాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కర్నూలు(అగ్రికల్చర్): నగరంలోని విద్యుత్ శాఖ 11 కేవీ సిరినోబుల్ ఫీడర్‌లో మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ నాగప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ కాలనీలకు ఉదయం 9 గంటల నుంచి 12 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ బ్యాంకు ఆఫీసర్స్ కాలనీ, అమీన్ హైదర్ నగర్, సుంకేసుల రోడ్, ధనలక్ష్మి నగర్, శ్రీనగర్ కాలనీ, జనార్దన్ నగర్, వసంత రెసిడెన్సీ, తుంగభద్ర కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

తెల్లసుద్ద లారీ పట్టివేత

కర్నూలు (టౌన్): తెల్లసుద్దను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను మైనింగ్ అధికారులు గురువారం పట్టుకున్నారు. ప్యాపిలి సమీపంలో ఈ టిప్పర్‌ను ఆపి రికార్డులు తనిఖీ చేశారు. రాయల్టీ అనుమతులు లేకపోవడంతో రూ.25 వేలు జరిమానా వసూలు చేసినట్లు జిల్లా గనులు, భూగర్భ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ వెల్లడించారు.

చినుకు పడితే చిత్తడే!

కోడుమూరు రూరల్: మండలంలోని గోరంట్ల గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధాన రహదారి అయిన తేరుబజార్‌లో మురుగునీటితో పాటు, వర్షపునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. మురుగునీటి కాల్వలు నిండిపోవడంతో వర్షపునీరు రోడ్డుపైనే నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు, వృద్ధులు రోడ్డుపైన నడవలేని పరిస్థితి నెలకొంది. రోడ్డుపైన నిత్యం నీరు నిల్వవుంటుండడంతో దోమలతో విషజ్వరాల భారీన పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


గోరంట్లలో చర్చి ఎదుట బురదతో నడవలేని విధంగా ఉన్న రహదారి


గోరంట్లలో మడుగును తలపిస్తున్న తీరు...


మురుగు,వాననీరు నిలిచిపోయి అధ్వాన్నంగా ఉన్న తేరు బజార్

రోడ్డు గుంతల మయం...

కల్లూరు: మండల పరిధిలోని ఉలిందకొండ నుంచి యాపర్లపాడు గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్డు బురదగా మారింది. రోడ్డుపై నిలిచిన నీరు కుంటలను తలపిస్తుంది. ఈ రోడ్డుపై నిత్యం భారీ వాహనలు తిరగడంతో గుంతలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కల్లూరు అర్బన్ పరిధిలోని దిన్నెదేవరపాడు గ్రామానికి వెళ్లే రోడ్డులో మిలటరీ క్యాంటిన్ దగ్గర గుంతలు ఏర్పడాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కనీసం గుంతలను పూడ్చించాలని స్థానికులు కోరుతున్నారు.


బురదమయంగా ఉన్న యాపర్లపాడు రోడ్డు


దిన్నెదేవరపాడు రోడ్డుపై గుంతలు ఏర్పడిన దృశ్యం